కట్టెల సంచులు దగ్ధం

ప్రొద్దుటూరు క్రైం: స్థానిక భగత్ సింగ్ కాలనీలో కట్టెల సంచులు తయారు చేసే ఇంట్లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ప్రతాప్‌చంద్రారెడ్డి గత కొంత కాలంగా సాయిస్వర్ణ ఎకో బ్యాగ్స్ పేరుతో కట్టెల సంచులు తయారీ ఫ్యాక్టరీ నిర్వహిస్తున్నారు. శనివారం ఇంట్లో మంటలు చెలరేగి సంచులు, ఇతర సామగ్రి పూర్తి కాలిపోయింది. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. సుమారు రూ.6 లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు అగ్నిమాపక అధికారి రఘునాథ్ తెలిపారు.

ఎమ్మెల్సీ నివాళి

కలసపాడు: మండలంలోని ఎగువరామాపురానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు యనుముల అల్లూరిరెడ్డి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. కాశినాయన మండలంలోని పాతఉప్పలూరుకు చెందిన మాజీ రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి రఘురామిరెడ్డి అనారోగ్యంతో శనివారం మృతిచెందాడు. ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి వారి మృతదేహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అంకనగురివిరెడ్డి, సూదారామకృష్ణారెడ్డి, నారాయణ యాదవ్, సుదర్శన్, చిత్తారాజశేఖర్‌రెడ్డి, బి.బాల అంకిరెడ్డి, రమణారెడ్డి, అంకిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, సురేష్‌యాదవ్ పాల్గొన్నారు.

ఆటల్లో చురుగ్గా ఉండాలి

పోరుమామిళ్ల: విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో చురుగ్గా రాణించాలని ఆప్కాబ్ స్టేట్ మాజీ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి అన్నారు. స్థానిక జడ్పీ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల ఆటల పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో చారి, కౌశిక్, వంశీ, ఆల్బర్ట్, చరణ్, వినయ్ పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరిస్తాం

రాజుపాళెం: గ్రామాల్లో ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని మండల వైస్ ఎంపీపీ ఎస్‌ఎ.నారాయణ రెడ్డి అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సాత్రిసలోమి అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. వైస్ ఎంపీపీ మాట్లాడుతూ కూలీలకు కల్పించే ఉపాధి హామీ పథకం పనులు రైతులకు ఉపయోగపడేలా చూడాలన్నారు. ఎంపీడీఓ వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లి నిర్దేశించిన లక్ష్యాలు పూర్తిచేయాలని సూచించారు. అనంతరం ఆయా శాఖల అధికారులు తమ నివేదికను సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమావేశంలో అధికారులు షాకీర్‌అలీఖాన్, శివరామకృష్ణారెడ్డి, వేణుగోపాల్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

రేపు ఎలక్ట్రీషియన్స్ డే

ప్రొద్దుటూరు కల్చరల్: స్థానిక గాంధీ రోడ్డులోని ప్రొద్దుటూరు ఎలక్ట్రీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం ఎలక్ట్రీషియన్‌డే వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు దస్తగిరి తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఎలక్ట్రీషియన్ల జెండాను ఆయన ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ తమ కార్యాలయంలో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తామన్నారు.

ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

ప్రొద్దుటూరు : స్థానిక మున్సిపల్ గాంధీ పార్కులో శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు పునాది అన్నారు. అనంతరం మున్సిపల్ అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజినీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : 18 ఏళ్లు నిండిన ప్రతి విద్యార్థి ఓటు హక్కు నమోదు చేసుకోవాలని వైఎస్సార్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బి.జయరామిరెడ్డి తెలిపారు. స్థానిక వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా క్విజ్, చిత్ర లేఖనం పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆచార్య కేవీ.రమణయ్య, జి.జయచంద్రారెడ్డి, సి.నాగరాజు, వెంకట సౌజన్య పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య మనుగడకు ఓటే ఆధారం

బద్వేలు/బద్వేల్ అర్బన్: ప్రజాస్వామ్య మనుగడకు ఓటే ప్రధాన ఆధారం అని బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ అన్నారు. ముందుగా బద్వేల్ జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నుంచి పట్టణంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో జాతీయ ఓటరు దినోత్సవం జరిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ఓటు అనేది పౌరుల చేతికి ఆయుధం వంటిదన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థకు ఊపిరి ఓటు

ప్రొద్దుటూరు రూరల్ : ప్రజాస్వామ్య వ్యవస్థకు ఊపిరి ఓటు అని ఈఆర్‌ఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి రాజీవ్ సర్కిల్ వరకు ఓటరు దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి మానవహారంగా నిలబడి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కొత్త ఓటర్లకు ఓటరు కార్డులను పంపిణీ చేశారు. బెస్ట్ బీఎల్‌ఓలకు, బెస్ట్ సూపర్‌వైజర్లకు, బెస్ట్ డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం సీనియర్ ఓటర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రొద్దుటూరు రూరల్: ప్రశంసా పత్రాన్ని అందిస్తున్న ఈఆర్‌ఓ శ్రీనివాసులు



బద్వేల్ : సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డీవో చంద్ర మోహన్

జూదం ఆపకపోతే దీక్షలు చేపడతాం

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు నియోజకవర్గంలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద రెడ్డి అన్నారు. దొరసానిపల్లెలోని తన స్వగృహంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా నంద్యాల వరదరాజులరెడ్డి ఎన్నికయ్యాక అసాంఘిక కార్యక్రమాలు హెచ్చు మీరాయన్నారు. ఎస్పీ అశోక్‌కుమార్, డీఎస్పీ భావన వాటిపై దృష్టి సారించి వెంటనే నివారించాలని కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నన్ని రోజులు ప్రొద్దుటూరులో క్లబ్‌లు మూసివేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మళ్లీ ఆ కార్యక్రమాలు పెరిగిపోయాయన్నారు. జార్జి క్లబ్, సుందరాచార్యుల క్లబ్‌లో నిత్యం జూదమాడుతున్నారని తెలిపారు. క్లబ్‌లో ఉన్న వారంతా ఉద్యోగులు, వ్యాపారులు, డాక్టర్లు, లాయర్లు లాంటి ఉన్నత వర్గాలకు చెందిన వారేనన్నారు. జూదాన్ని అరికట్టకపోతే వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో జార్జిక్లబ్ ఎదురుగా దీక్ష చేపడతామన్నారు. కొత్తగా ఏసీ రూములను నిర్మిస్తున్నారని, త్రీటౌన్ సీఐ ఇటీవల క్లబ్‌కు వెళ్లినా అడ్డుకట్ట పడలేదని, ఎమ్మెల్యే వరద ప్రమేయం కారణంగానే పోలీసులు ప్రేక్ష పాత్ర వహించాల్సి వస్తోందన్నారు. దీనికి తోడు రోజూ కోటి రూపాయలకు పైగా మట్కా జరుగుతోందని, బియ్యం అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోందన్నారు. బెల్ట్ షాపులు గ్రామాల్లో విచ్చలవిడిగా ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ఇప్పుడు సైలెంట్‌గా ఉండటానికి కారణం ఏమిటని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ ఆయిల్‌మిల్ ఖాజా, ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, కోఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షురాలు గజ్జల కళావతి, మున్సిపల్ కౌన్సిలర్లు లావణ్య, సత్యం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాచమల్లు శివప్రసాదరెడ్డి

జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ

మైదుకూరు : మైదుకూరు వేంకటేశ్వర బాలికల జూనియర్ కాలేజీ ఆధ్వర్యంలో శనివారం ముందస్తు గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు 400 అడుగుల జాతీయ జెండాతో పట్టణ ప్రధాన రహదారులపై ర్యాలీ చేశారు. ర్యాలీలో దేశ భక్తి గీతాలు పాడుతూ, వందే మాతరం, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. స్థానిక రాయల కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు. కరస్పాండెంట్ దుగ్గిరెడ్డి ఓబుళరెడ్డి మాట్లాడుతూ గణతంత్ర గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.



జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ

మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రొద్దుటూరు : స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద శనివారం సీఐటీయూ, ఏఐటీయూసీల అనుబంధ మున్సిపల్ కార్మిక యూనియన్ల ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ కార్మికులందరికి పనిముట్లు ఇవ్వాలని, నెలకు రెండు సార్లు పరకపుల్లను, తోపుడు బండ్లు ఇవ్వాలని, చనిపోయిన కార్మికులకు రూ.2లక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని తెలిపారు. కరోనా కార్మికులకు రూ.3వేలు వేతనం పెంచాలని, ప్రతి నెల 10వ తేదీన వేతనాలు ఇవ్వాలన్నారు. కార్మికులకు పనిభారం తగ్గించాలని, వేధింపులను ఆపాలని, యూనిఫాం అందించాలని కోరారు. అనంతరం కమిషనర్ మల్లికార్జునకు వినతి పత్రం అందించారు.

చిన్నారులకు విషయ పరిజ్ఞానం అవసరం

బద్వేలు అర్బన్ : బాలికలు చదువుతోపాటు వార్తా పత్రికలు, పుస్తకాలు చదివి చిన్నతనం నుంచే విషయ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి వై.జె.పద్మశ్రీ పేర్కొన్నారు. స్థానిక ఎస్సీ బాలికల వసతి గృహం-1, 2లను శనివారం ఆమె తనిఖీ చేశారు. వసతి గృహ పరిసరాలు, కల్పిస్తున్న వసతులు, భోజనాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం విద్యార్థినులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు యుక్త వయస్సులో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సెల్‌ఫోన్ వాడకాన్ని తగ్గించాలని సూచించడంతోపాటు, దాని వలన ఏవిధంగా మోసపోతారనే విషయంపై అవగాహన కల్పించారు. గుడ్ టచ్, బ్యాడ్‌టచ్‌పై అవగాహన కల్పించి వాటి నుంచి ఏ విధంగా జాగ్రత్త పడాలో వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్లు లక్ష్మీదేవి, విజయమ్మ, కోర్టు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



వంటలను పరిశీలిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి వై.జె.పద్మశ్రీ

వైఎస్సార్‌సీపీపై వ్యాఖ్యలు తగవు

రెడ్యం వెంకటసుబ్బారెడ్డి

చాపాడు : విజయసాయిరెడ్డి పార్టీ నుంచి వెళ్తే వైఎస్సార్‌సీపీ మూత పడుతుందని ఎల్లో మీడియా డిబేట్ పెట్టి మాట్లాడడం తగదని, ఇలాంటి నీచ రాజకీయాలు చేయడం మానుకోవాలని వైఎస్సార్‌సీపీ నేత రెడ్యం వెంకటసుబ్బారెడ్డి అన్నారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జీవితం తెరచిన పుస్తకమని, వైఎస్సార్‌సీపీ నుంచి ఎవరు బయటకు వెళ్లినా జగన్‌కు ఎదురులేదని ఆయన తేల్చి చెప్పారు. టీడీపీలోకి 23 మంది ఎమ్మెల్యేలను లాక్కున్నప్పుడు వైఎస్సార్‌సీపీ క్లోజ్ అన్నారని, అనంతరం జరిగిన ఎన్నికల్లో 151 సీట్లతో గెలిచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.

ఫిబ్రవరి 9న 5కె రన్

ప్రొద్దుటూరు కల్చరల్: అవయవ దానంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు 5కే రన్ నిర్వహిస్తున్నట్లు కొవ్వూరు గ్రాండ్ చైర్మన్ కొవ్వూరు రమేష్‌రెడ్డి తెలిపారు. స్థానిక కొవ్వూరు గ్రాండ్‌లో శనివారం 5కెరన్‌కు సంబంధించిన కరపత్రాలు ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 9న ఉదయం 7 గంటలకు అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ నుంచి పరుగు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. మహిళలకు మూడు, పురుషులకు ఐదు కిలోమీటర్లు, 60 ఏళ్లకు పైబడిన వారికి 1.5 కిలోమీటర్ల పరుగు పోటీలు నిర్వహిస్తామన్నారు. విజేతలకు నగదు బహుమతులు అందిస్తామని తెలిపారు. పాల్గొనే వారు ఫోన్ నెంబర్లు 9133823236, 9492407208 లలో తమపేర్లు ఫిబ్రవరి 5వతేదీ లోపు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అహమద్‌బాషా, రామసుబ్బారెడ్డి, సుధాకర్‌రెడ్డి, వీరేంద్రారెడ్డి, నిరంజన్ రెడ్డి, బాల తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఉపసంహరించుకోవాలి

ప్రొద్దుటూరు రూరల్: ప్రభుత్వం విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని సీపీఎం కార్యదర్శి సత్యనారాయణ డిమాండ్ చేశారు. స్థానిక మెయిన్ బజార్‌లోని గోల్డ్ షాపులకు శనివారం విద్యుత్తు సిబ్బంది స్మార్ట్ మీటర్లను బిగిస్తుండగా ఆయన అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజలపై భారం పడుతుందన్నారు. ప్రజలకు ఉచితంగానే ఇచ్చి తర్వాత 90 నెలల వరకు ఈ మీటరు ఖరీదు రేట్ బిల్లుల్లో పొందుపరుస్తూ వసూలు చేస్తారన్నారు. సెల్ రీచార్జి చేసుకున్నట్లు కరెంట్‌ను రీచార్జి చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఈ మీటర్లను ప్రజలు తిరస్కరించాలన్నారు.

రిపబ్లిక్ వేడుకలకు రాచపూడి విద్యార్థులు

బద్వేలు అర్బన్ : గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విజయవాడలో జరిగే పరేడ్‌కు రాచపూడి నాగభూషణం డిగ్రీ, పీజీ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు పూజిత, విజయలక్ష్మి ఎంపికైనట్లు కళాశాల పరిపాలనాధికారి రాచపూడి సాయిక్రిష్ణ తెలిపారు.



పూజిత



విజయలక్ష్మి

ఆలయంలో పూజలు

గోపవరం : మండలంలోని వల్లెర వారిపల్లెలో వెలసిన లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శనివారం పుష్యమాస పూజలు వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామునే స్వామి వారిని అభిషేకించి పుష్పాలతో సుందరంగా అలంకరించారు. ఆలయ సమీపంలో మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు.

దుప్పట్లు పంపిణీ

కాశినాయన: మండలంలోని బాలమ్మ సత్రం, టీబీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు చిత్తాశౌరిరెడ్డి మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ డాక్టర్ గీత, తోమాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో శనివారం ప్రసాద్‌రెడ్డి దుప్పట్లు పంపిణీ చేశారు.

బహిరంగ ప్రకటన

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేదం ఏమనగా, మా కక్షిదారుడు డాక్టర్ దేవిరెడ్డి శ్రీదర్ రెడ్డి తండ్రి కీ॥శే॥ డాక్టర్ దేవిరెడ్డి నారాయణ రెడ్డి, డోర్ నెం. 113, స్ప్రింగ్ వ్యాలి వాటర్ ట్యాంక్ రోడ్, నిజాంపేట, హైదరాబాద్ వారు యిచ్చు నోటీసు ఏమనగా!!

మా కక్షిదారురాలు ఈ నోటీసు షెడ్యూలు దాఖలా ఆస్తులపై భాగ పరిష్కారం కోరుతూ **దేవిరెడ్డి నారాయణ రెడ్డి కుమారుడైన దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి 2) దేవిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి కుమారులు అయిన దేవిరెడ్డి సాయి పృథ్వి & దేవిరెడ్డి సాయి భార్గవ్ 5) జి సోమశేఖర్ రెడ్డి గారి భార్య అయిన జి శ్రీ లత 6) టి మల్లికార్జున రెడ్డి గారి భార్య అయిన టి శ్రీవాణి గార్లతో విక్రయము పొందిన 7) ఎద్దుల వెంకటశ్వరూప్ కుమార్ రెడ్డి, 8) ఎద్దుల వెంకట ధన లక్ష్మీ, 9) ఎద్దుల వెంకట రోహిత్ రెడ్డి మరియు 10) ఏద్దుల వెంకట ధీరజ్ రెడ్డి** వీరందరిపై మా కక్షిదారుడు భాగము కోరుతూ మహారాజ రాజశ్రీ రెండొవ అదనపు జిల్లా జడ్జి, ప్రొద్దుటూరు కోర్టు నందు ఓ యస్ నెం. 29/2022 దావా దాఖలు చేసి సదరు దావా పెండింగ్ లో వున్నంత వరకు ఈ నోటీసు దాఖల ఆస్తులపై ఎటువంటి క్రయ విక్రయాలు జరుప రాదు అని మరియు ఈ నోటీసు షెడ్యూలు దాఖలా ఆస్తులను ఎటువంటి మార్పులు చేర్పులు చేయరాదని కోరగా మహారాజ రాజశ్రీ రెండొవ అదనపు జిల్లా జడ్జి, ప్రొద్దుటూరు కోర్టు వారు ఐ ఏ నెం. 1291/2024 మరియు ఐ ఏ నెం. 1290/2024 యందు ఎటువంటి క్రయ విక్రయాలు జరుప రాదు అని మరియు ఈ నోటీసు షెడ్యూలు దాఖలా ఆస్తుల ను సదరు కేసు విచారణ పూర్తిఅయ్యే వరకు ఎటువంటి మార్పులు చేర్పులు చేయరాదని ఇంటీరియం ఇంజెక్షన్ ఉత్తర్వులు మంజూరు చేసియున్నారు.

కావున ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా ఈ నోటీసు దాఖలా ఆస్తులపై ఎటువంటి క్రయ విక్రయాలు వగైరాలు మరియు ఈ నోటీసు షెడ్యూలు ఆస్తులను ఎటువంటి మార్పులు చేర్పులు చేయరాదని ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడం అయినది. ఒక వేళ నోటీసు షెడ్యూలు దాఖలా ఆస్తులపై ఎటువంటి క్రయ విక్రయాలు మరియు ఆస్తుల యందు మార్పులు చేర్పులు చేసిన యెడల సదరు లావాదేవీలు చెల్లుబాటు కావు అని మరియు అట్లు జరిపిన వారిపై చట్టరిత్యా సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొనబడును అని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు

1) కడప జిల్లా, ప్రొద్దుటూరు సబ్ డివిజన్, ప్రొద్దుటూరు టౌన్ మరియు మున్సిపాలిటి, వై యం ఆర్ కాలనీ, ఎబిసిడి రోడ్స్, పాత వార్డు నెం. 2,) ప్రస్తుత వార్డు నెం. 3) సర్వే నెం. 355/1ఎ మరియు 355/1బి,1ఎ డోర్ నెం. 3/1165 విస్తీర్ణము 1247.22 చ.గ., కట్టుడు విస్తీర్ణము 6160 చ.అ. యొక్క **హద్దులు : తూర్పు : వై.విస్వరూప్ కుమార్ రెడ్డి గారి ఇల్లు. పడమర : వై యం ఆర్ కాలనీ మెయిన్ రోడ్డు ఉత్తరము : డి ప్రసాద్ రెడ్డి గారి భూమి. దక్షిణము : దేవిరెడ్డి సాయి పృధ్వి గారి ఇల్లు**

2) కడప జిల్లా, ప్రొద్దుటూరు సబ్ డివిజన్, ప్రొద్దుటూరు టౌన్ మరియు మున్సిపాలిటి, వై.యం.ఆర్ కాలనీ, ఎబిసిడి రోడ్స్, పాత వార్డు నెం.2, ప్రస్తుత వార్డు నెం.3, సర్వే నెం 355/1ఎ మరియు 355/1బి 1ఎ, డోర్ నెం.3/1165/1 విస్తీర్ణము 1022 చ.గ., కట్టుడు విస్తీర్ణము 6478 చ.అ యొక్క **హద్దులు. తూర్పు: వై వి స్వరూప్ కుమార్ రెడ్డి గారి ఇల్లు పడమర: వె.యం.ఆర్ కాలనీ మెయిన్ రోడ్డు ఉత్తరము: దేవిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి భూమి. దక్షిణము: దేవిరెడ్డి సాయి పృధ్వి గారి ఇల్లు,**

3) కడప జిల్లా, ప్రొద్దుటూరు సబ్ డివిజన్, ప్రొద్దుటూరు టౌన్ మరియు మున్సిపాలిటి, వై.యం.ఆర్ కాలనీ, ఎబిసిడి రోడ్స్, పాత వార్డు నెం. 2, ప్రస్తుత వార్డు నెం. 3, సర్వే నెం. 355/1ఎ మరియు 355/1బి 1ఏ, డోర్ నెం. 3/1166 డోర్ నెం. 3/1166/1 విస్తీర్ణము 1022 చ.గ., కట్టుడు విస్తీర్ణము 6059 చ.అ. యొక్క **హద్దులు : తూర్పు : వై వి స్వరూప్ కుమార్ రెడ్డి గారి ఇల్లు పడమర : వై యం ఆర్ కాలనీ మెయిన్ రోడ్డు ఉత్తరము : దేవిరెడ్డి సాయి పృధ్వి గారి ఇల్లు. దక్షిణము : దేవిరెడ్డి సాయిభార్గవ్**

4) కడప జిల్లా, ప్రొద్దుటూరు సబ్ డివిజన్, ప్రొద్దుటూరు టౌన్ మరియు మున్సిపాలిటి, వై.యం.ఆర్ కాలనీ, ఎబిసిడి రోడ్స్, పాత వార్డు నెం. 2, ప్రస్తుత వార్డు నెం. 3, సర్వే నెం. 355/1ఎ మరియు 356/ఎ1బి, డోర్ నెం. 3/1167/1168/1169 విస్తీర్ణము 385.4 చ.గ., కట్టుడు విస్తీర్ణము 5834.4 చ.అ. యొక్క **హద్దులు : తూర్పు : వై వి స్వరూప్ కుమార్ రెడ్డి గారి ఇల్లు. పడమర : వై యం ఆర్ కాలనీ మెయిన్ రోడ్డు. ఉత్తరము : దేవిరెడ్డి సాయి పృధ్వి గారి ఇల్లు. దక్షిణము : దేవిరెడ్డి సాయిభార్గవ్.**

Sri Mujtahid Hussain, Sri Bitny Nayab Akbar Ali Khan
Advocates, KADAPA. C/o EVVS Associates Cell : 9703786306, 8019826919